ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 16.10.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బార్లీ, కుసుమ, ఆవాలు , పప్పు , ఎర్ర పప్పు, గోధుమలతో సహా ఆరు పంటల కనీస మద్దతు ధర ను, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కరువు భత్యా న్ని కేంద్ర ప్రభుత్వం పెంచింది.

2. హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి వుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు.

3. ఆంధ్ర క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారులు తక్షణమే వెళ్లి తమ విధుల్లో చేరాలని హైకోర్టు ఆదేశించింది.

4. రాష్ట్రంలో వచ్చే 5 రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**MSP:**

బార్లీ, కుసుమ, ఆవాలు, పప్పు, ఎర్ర పప్పు, గోధుమలతో సహా ఆరు పంటలకు కేంద్రం 2025-26 మార్కెటింగ్ సీజన్ రబీ పంటలకు కనీస మద్దతు ధర ను పెంచింది. ఈ పెంపు క్వింటాల్‌కు 130-300 రూపాయల వరకు ఉంటుంది. పప్పుపై కనీస మద్దతు ధర 60% పెరిగి 5 వేల 650 రూపాయలకు చేరుకుంది.

PN

**CENTRE DA:**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు , పెన్షనర్లకు కరువు భత్యా న్ని 3 శాతం పెంచే ప్రతిపాదనకు ఈరోజు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది . ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ... డీఏ పెంపు వల్ల 49 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 64 లక్షల మంది పెన్షనర్లు ప్రయోజనం పొందుతారని తెలుపుతూ....

(S/B- వైష్ణవ్)

NSD

**BUILDERS:**

హైదరాబాద్ అభివృద్ధి ప్రభుత్వం కట్టుబడి వుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు. హైదరాబాద్ లో బిల్డర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...
హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగితే కన్స్ట్రక్షన్ రంగం వృద్ధి చెందుతుందని అన్నారు. బిల్డర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషించాలని వారిని కోరారు. హైదరాబాద్ ను ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చి దిద్దేందుకు 10 వేల కోట్ల రూపాయలను కేటాయించినట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమావేశంలో సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

**MSL**

**DSC LEAD:**

రాష్ట్రంలో దాదాపు అన్ని జిల్లాల్లో డీఎస్సీ ద్వారా ఎంపికైన స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు, పీటీలు, తదితరులకు జిల్లా అధికారులు పోస్టింగ్‌లు ఇస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో 333 మందికి పోస్టింగ్‌లు ఇచ్చారు. ఇప్పటికే 130 మంది తమ విధుల్లో చేరారని జిల్లా విద్యాశాఖాధికారి సుశీంధర్‌రావు తెలిపారు.

**DESK/PTC, RR**

**DSC – PEDDAPALLI**

పెద్దపల్లి జిల్లాలో డీఎస్సీకి ఎంపికైన 73 మందికి స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు, పీటీ పోస్టింగ్‌లు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. కౌన్సెలింగ్ అనంతరం పోస్టింగ్‌లు ఇచ్చామన్నారు.

PTC, PDPL

**BRS:**

మూసీ సుందరీకరణ ప్రాజెక్టు పేరుతో పేదల ఇళ్లను కూల్చవద్దని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మూసీకి సంబంధించి పార్టీ నేతలతో సమావేశమైన అనంతరం బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు.. మీడియాతో మాట్లాడు తూ... ఈ ప్రాజెక్టు వల్ల నష్టపోతున్న ప్రజలను ఆదుకునేందుకు తమ పార్టీ కార్యాచరణ రూపొందిస్తుందని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇచ్చాయని , ప్రభుత్వం కూల్చివేతలకు పాల్పడితే బీఆర్ఎస్ వారికి అండగా నిలుస్తుందన్నారు. కాగా , కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ ఉన్న రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణాది కారిడార్ అలైన్‌మెంట్‌ను మార్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ మార్పుల వల్ల రాష్ట్ర ఖజానాపై 20 వేల కోట్ల రూపాయల భారం పడుతుందని ఆరోపించారు.

MSL

**HIGH COURT:**

తెలంగాణలో కొందరు ఐఏఎస్ అధికారుల పోస్టింగ్ విషయంలో కేంద్ర సిబ్బంది, శిక్షణా శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోజాలమని హైకోర్ట్ స్పష్టం చేసింది. ఆంధ్ర క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారులు క్యాట్ తీర్పుకు వ్యతిరేకంగా హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వు చేస్తూ తక్షణమే తమ విధుల్లో చేరాలని వారిని ఆదేశించింది.

**DESK**

**COLLEGE:**

జనగామ జిల్లా కేంద్రంలోని "ఏబివి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా"ను యుజిసి ప్రకటించినట్లు కళాశాల పిన్సిపల్  డాక్టర్.ఏ నర్సయ్య తెలిపారు.ఈమేరకు ఈ రోజు కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన       మాట్లాడుతూ...  కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఇంత కాలం నడిచిన గవర్నమెంట్ డి  గ్రీ కళాశాల ఇక  పైనా స్వయం ప్రతిపత్తితో   విద్యార్థులకు సేవలు అంది   స్తుందని తెలిపారు  . ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు డాక్టర్ నర్సయ్య వెంట ఉన్నారు.

**PTC, JGN**

**KMN PADDY:**

రైతులు తమ పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమెలా సత్పతి కోరారు. జిల్లాలోని గర్సకుర్తి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని       వారు  ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తమ పంటలను దళారులకు విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రానికి మాత్రమే వరిధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. కేంద్రాల వద్ద రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని            జిల్లా   కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

PTC/KMN

**PM JANMAN:**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, గుండి గ్రామంలో ఆధునీకరించిన పాఠశాలకు రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. జిల్లా కేంద్రంలో జనకపూర్ వద్ద సైన్స్ ల్యాబ్ కు కూడా ప్రారంభోత్సవం చేశారు. ప్రధానమంత్రి జన్ మన్ యోజన కింద ఎస్సీ, ఎస్టీ ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఆరు వాహనాలను కూడా జెండా ఊపి

ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... అభివృద్ధి విషయంలో సమీకృత వైఖరి అవసరమని పిలుపునిచ్చారు.

**PTC, ASF**

**NABARD:**

జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్ - నాబార్డ్ హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన 'గ్రామీణ్ సెలబ్రేటింగ్ డెవలప్‌మెంట్ ' ప్రదర్శనను రాష్ట్ర చేనేత జౌళి విభాగం కమిషనర్ శైలజ రామయ్యర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ , 7 రోజుల పాటు అందుబాటులో ఉండే ఈ ప్రదర్శనలో 20 రాష్ట్రాలకు చెందిన చేనేత హస్తకళా ఉత్పత్తులను 50 స్టాళ్ల లో ప్రదర్శిం స్తున్నట్లు చెప్పారు. గ్రామీణ చేతివృత్తుల వారికి మార్కెటింగ్ సౌకర్యం కల్పించడానికి నాబార్డు కృషి చేస్తుందని తెలిపారు. పోటీ ప్రపంచంలో చేనేత మార్కెటింగ్ రంగం క్లిష్టపరిస్థితుల్లో ఉందని , ఉత్పత్తుల అమ్మకానికి నైపుణ్యంతో పాటు , మార్కెట్లో విస్తరించేలా సామర్థ్యమ్ ఉండాలని అన్నారు. తెలంగాణా నాబార్డు CGM ఉదయ భాస్కర్, రిజర్వ్ బ్యాంక్ DGM జగదీష్ కుమార్ , తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్ పర్సన్ వై. శోభ సహా పలువురు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల గ్రామీణ కళాకారులు , వ్యాపారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు.

PTC, Hyd

**WEATHER:**

రాష్ట్రంలో వచ్చే 5 రోజుల్లో అనేక జిల్లాల్లో 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశం ఉంద ని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే 5 రోజుల పాటు రాష్ట్రంలోని చాలా జిల్లాల్లోని మారుమూల ప్రదేశాలలో ఈ పరిస్థితి చురుగ్గా ఉండే అవకాశం ఉంది. హైదరాబాద్ తో సహా 27 జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. ఇదిలా వుండగా, ఈశాన్య రుతుపవనాలు

హైదరాబాద్‌లో చురుగ్గా ఉన్నాయి. రాబోయే రెండు రోజుల్లో నగరవ్యాప్తంగా తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**MSL**

**MINORITIES:**

మైనారిటీలు, తదితర అణగారిన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈరోజు పునరుద్ఘాటించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని , ఈ కమిటీల్లో బీసీ-ఈ కేటగిరీలో ఉన్న మైనార్టీలు అర్హులని తెలిపారు. సామాజిక-ఆర్థిక పరిస్థితులను అంచనా వేయడానికి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర గృహ సర్వేను తప్పనిసరి చేస్తూ ఇటీవల జారీ చేసిన సర్వేలో బీసీ-ఈ వర్గం ఆటోమేటిక్‌గా చేరుతుందని అన్నారు.

**MSL**

**PM MEMBERSHIP:**

బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సమక్షంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు క్రియాశీల సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒక పార్టీ కార్యకర్తగా ప్రారంభించి, క్రియాశీల సభ్యునిగా మారడం గర్వంగా ఉందని సామాజిక మాధ్యమంలో ప్రధానమంత్రి తెలిపారు. పార్టీలో క్రియాశీల సభ్యునిగా ఉండాలంటే , ఒక కార్యకర్త ఒకే బూత్‌లో లేదా శాసనసభ స్థానంలో 50 మంది సభ్యులను నమోదు చేసుకోవాలని నరేంద్రమోదీ పేర్కొన్నారు.

NSD

**EME:**

ఈరోజు 82వ EME కోర్ డే సందర్భంగా ఈఎంఈ కోర్ కమాండెంట్, మిలిటరీ కాలేజ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & మెకానికల్ ఇంజినీరింగ్ కమాండెంట్ , లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వ ర్ష్ని విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన వీర జవాన్లకు నివాళులర్పించారు.

**MSL**

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 16th Oct, 2024**
**MSL:HR (Released at 15:30) PAGE NO: 01**

**MINORITIES:** State Government advisor Mohammed Ali Shabbir today reiterated that the government is committeed for the welfare minorities and other marginalized communities. Addressing the media conference in Hyderabad, he said the government has taken several initiatives in this direction. He said Indiramma Committees have been formed to oversee the Indiramma Indlu programme, under which Minorities under the BC-E category, are eligible for inclusion in these committees. He said the issued recently mandating a comprehensive household survey across the state Telangana to assess socio-economic conditions, will automatically include the BC-E in the survey. He also said the initiatives like Young India Integrated Residential Schools projecs will also benefit minorities. MSL 11

**WEATHER:** Thunderstorm accompanied with Lightning and Gusty winds of 30-40 KMPH, are very likely to occur at isolated places in most of the districts in the state for next 5 days. Met officials have issued yellow alert to 27 districts including Hyderabad. Meanwhile, the northeast monsoon has become active over Hyderabad, with light to moderate rains expected across the city over the next two days. The Met officials informed that most parts of the city are forecast to receive light rainfall tomorrow. The city experienced today scattered intense storms in areas including Miyapur, Gajularamaram, Jeedimetla, and Patancheru. ---MSL 8

**EME:** Commandant, Corps of EME and Military College of Electronics & Mechanical Engineering Commandant, Lt General Neeraj Varshney today paid homage to the valiant soldiers who sacrificed their lives in the line of duty, on the occasion of 82nd EME Corps Day. A Special Sainik Sammelan was conducted at 1 EME Centre. Various rank officials, civilian employees and the families of 1 EME Centre, EME Depot Battalion and EME Records attended. 1EME Centre commandant Brigadier Prashant Bajpai highlighted the achievement of the Corps